కరీంనగర్ కు చెందిన సీనియర్ జర్నలిస్టు జీవగడ్డ విజయ్ కుమార్ మరణం పట్ల ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కరీంనగర్ కేంద్రంగా విద్యుల్లత, జీవగడ్డ పత్రికలు నడిపిన విజయ్ కుమార్, జీవితాంతం వృత్తిపట్ల పూర్తి నిబద్ధత ప్రదర్శించారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొన్న విజయ్ కుమార్, ఎంతో మంది జర్నలిస్టులకు గురువుగా తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని కొనియాడారు.